పేజీ కథ

# మెట్టు

శ్రీమతి ఉమాభాస్కర్ బి.జి.బి.



నిండైన పొందూరు ఖద్దరు జెరీపంచ, ఖద్దరు సిల్కు లాల్చీతో తనకై ప్రత్యేకించి అందరికీ కనపడేలా చాలా ఎత్తయిన 'మెట్టు' మీద ఏర్పాటు చేసిన లేటెస్ట్ కుర్చీమీద కూర్చుని తన దర్జానీ, ఠీవిని చెప్పకనే చెప్పినట్లు చూస్తున్నారు ధనపతి గారు.

చూడరూ మరి!?... ఇదేమన్నా కట్న కానుకలు భారీగా సమర్పించుకుని అణగి మణగి ఉండి ఆడపిల్ల పెళ్ళి చెయ్యటమా ఏమన్నానా?... కాదు... అవతల వారి స్థితిగతుల్ని గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా, అసలు వాళ్ళకు ఎంతుందో, ఎలా బ్రతుకుతున్నారో అనే ఆలోచనకి తావివ్వకుండా శక్తి వంచనలేకుండా ప్రయత్నించి అనుకున్న దానికి పైసా తగ్గినా పీడించీ, బెదిరించీ, భయపెట్టి రాబట్టుకునే మగపిల్లవాడి పెళ్ళి మరి! అంటే... మనీ+ షితోపాటు పని+షిని కూడా సంపాదించు కుంటున్నారన్న మాట.

పురిటి గదిలో భార్య కడుపునుండి భూమ్మీద పడింది 'మగబిడ్డ' అని తెలిసిన మరుక్షణం కిందికి వాలి ఉండే గుబురు మీసాలు అమాంతంగా పైకి లేచి నిక్కబొడుచుకున్నాయి ధనపతిగారికి.

ఆ క్షణాన్నే పురిటి ఖర్చుకి ప్రారంభోత్సవం చేసి బడ్జెట్ పుస్తకం ఓపెన్‌చేసి పసివాడికి ఉపయోగించే ఉగ్గుపాల దగ్గర్నుండీ ప్రతిపైసా లెక్కలు రాస్తూ ఇరవైరెండేళ్ళు పెంచారు. కొడుకుని కేవలం పెంచటం వరకే పరిమితిగా పెట్టుకోలేదు.

నేటి కాలచక్ర భ్రమణంలో వరుల మార్కెట్ ధరలకు ఆనాడే తన సిక్స్‌సెన్స్‌తో ఊహించి టాప్‌రేటు పలకటానికి ఎలాంటి చదువు అవసరమో అంత వరకూ... కొడుకు సత్తా లేకపోయినా తనే నానా స్థితిని అడ్డమైన వాళ్ళ కాళ్ళూ పట్టుకుని తన ప్రతిభనూ, స్టేటస్‌నూ పణంగాపెట్టి చదివించారు.

తన తెలివితేటల్తో ముందుచూపుగా సంపాదించి ...దేసిన ప్రతి అంగుళం ఈనాడు ఎన్నిరెట్లు అధికంగా ...ర పలుకుతుందో, తనకి కోడలుగా రాబోయే ఒక ...ౘండి కూతురు తన ఆస్తికంతటికీ వారసురాలై ఎంతటి భోగం అనుభవించబోతోందో వివరాలతో సహ ...ఖద్రించి కొడుకుని వేలంలో పెట్టాలని నిశ్చయిం ...ఎకుని... అలాగే చేశారు కూడా.

బాగా బలిసిన కోడె దూడ రాటకు కట్టేసి బేరానికి ...ర్ధంగా ఉందని తెలిసిన పెళ్ళీడుకు వచ్చి గుండెల ...ద కుంపట్లలా ఉన్న ఆడపిల్లల తండ్రులు ఆకలి



మీదున్న వానరసైన్యంలా ఆవురావురుమంటూ పాటలో పాల్గొన్నారు.

అందర్లో ఎక్కువ ధర పలికిన వారినే ఎన్ను కున్నారు... అవతల ఎన్ని ఉన్నా ఆకలితో అల మటించిపోతున్న మనిషి పంచభక్ష్య పరమాన్నాల విందులో పాల్గొని కొసరి, కొసరి అడిగి వడ్డించుకుని కడుపారా భుజించినట్లు లాంఛనాలు, సాంప్రదా యాలు, శాస్త్రాలు అంటూ అడిగడిగి చిల్లర కోర్కెలన్నీ తీర్చుకున్నారు.

వియ్యాలవారు వినయ విధేయతలతో ఒదిగొదిగి తమకి మర్యాదలు జరుపుతున్నప్పుడల్లా అనుకోని గెలుపు ఎదురైె చక్రవర్తిగా సింహాసనాన్ని అధిష్టించినంత సంబరపడిపోతున్నారు ధనపతిగారు. జనాభా గుర్తించేలా మీసాలు మాటిమాటికీ మెలేసు కుంటున్నారు....

ఆ తర్వాత కొన్నాళ్ళకి...

అలాంటి సీన్‌లోనే... ధనపతి గారు.... ఆహూతు లందరిలో వినమ్రంగా తిరుగుతూ మనిషి మనిషినీ మర్యాద పూర్వకంగా పలకరిస్తూ వేడుకోలుగా చూస్తూ అవసరాలు కనుక్కుంటున్నారు.

ఇదంతా శ్రద్ధగా చూస్తున్నకోడలు మనసులో అనుకుంది.

"ఇప్పుడాయన కింద మెట్టు మీదున్నారు" అని.

ఔను మరి!

ఇప్పుడాయన చేస్తోంది కూతురి పెళ్ళి!!...*